పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలి

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఆలోచనని విరమించుకోవాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-నర్సీపట్నం: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని నర్సీపట్నంలో ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎన్టీఆర్ స్టేడియం వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ జరిపి అనంతరం మానవహారం నిర్వహించి ప్రభుత్వం వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జీ.ఫణీంద్ర కుమార్,ఎన్.నాగభూషణంరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం రాకముందు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు అనేక విద్యారంగ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి విద్యార్థులతో ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల్ని పూర్తిగా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ కళాశాల అభివృద్ధి కొరకే కూటమి ప్రభుత్వం పని పనిచేస్తుందని ప్రాథమిక విద్య నుండి పీజీ విద్య వరకు ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల అభివృద్ధి కొరకై ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లో జీవో నెంబర్ 107, 108 చేసి రాష్ట్రంలో నూతనంగా వచ్చిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పూర్తిస్థాయిలో 100% సీట్లు కన్వీనర్ కోటాలో ప్రకటిస్తామని హామీ ఇచ్చి ఈరోజు పది మెడికల్ కళాశాలలను %-%పీపీపీ ' విధానంలో అమలపరుస్తున్నామని తెలియజేసిన ఈ ప్రభుత్వ వైఖరి సరైనది కాదని ముఖ్యంగా జిల్లాలో ముగ్గురు ప్రధాన రాజకీయ నాయకులు రాష్ట్ర సభాపతి అయ్యన్నపాత్రుడుగారు,రాష్ట్ర హోంమంత్రి అనిత గారు మరియు ప్రధానమంత్రితో ఎంతో సన్నిహితంగా ఉంటానని చెప్తున్నా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ గారు ఉండి కూడా ఈ రకంగా మెడికల్ కళాశాలను నిర్మించుకోకపోవడం చాలా సిగ్గుచేటని దానిపైన రాజకీయం చేసి ప్రజలకు అటు విద్యనే కాకుండా వైద్యాన్ని కూడా దూరంచేసే పద్ధతిలో నడుచుకుంటు న్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ విశ్వవిద్యాలయాన్ని పరిరక్షిస్తామని హామీ ఇచ్చి ఈరోజు విద్యా వ్యవస్థని గాలికి వదిలేసారని అన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు ఫీజు రీఎంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయలు ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విద్యార్థులకు విడుదల చేయకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని, ఒకపక్క రాష్ట్రంలో 10 లక్షల మంది పైగా డిగ్రీలు పీజీలు పూర్తిచేసుకుని ఫీజు రియంబర్స్మెంట్ ప్రభుత్వ నుండి చెల్లింపు కాక పార్ట్ టైం పనులు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల సమస్యలపై చర్చించి తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నర్సీపట్నం నాయకులు రవి దేవ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థనారి స్వశక్తి పరివార్

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు . బుధవారం స్థానిక పీహెచ్ సి లో ఏర్పాటుచేసిన స్వస్థ నారీ , స్వశక్తి పరివార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల సారధ్యంలో మహిళల ఆరోగ్య , రక్షణపై అనేక చర్యలు తీసుకుంటున్నారన్నారు . మహిళల వ్యక్తిగత అవసరాల కోసం ప్రతీ 5 నుంచి 10 కిలోమీటర్లకు ఒక మహిళా కేంద్రం వంటిది పెట్టి , ఆ కేంద్రాల్లో వారికి వ్యక్తిగత అవసరాలను తీర్చుకోడానికి సిఎస్ఆర్ నిధులతో వసతులు కల్పించడానికి జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరుపుతున్నానన్నారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పోక్సో కేసు నమోదు

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలోని ఒక మైనర్ బాలికను ప్రేమ పేరుతో మోసం చేసి అత్యాచారం చేశారని ఫిర్యాదుతో ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డిఎస్పి పోతిరెడ్డి శ్రీనివాసరావు వెల్లడించారు .ఎస్ రాయవరం గ్రామానికి చెందిన సింగన శ్రీను అనే వ్యక్తి మోసం చేశారని ఇచ్చిన ఫిర్యాదు పై విచారణ చేసి అరెస్టు చేసినట్లు రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరపరచినట్లు డిఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో నక్కపల్లి రూరల్ సిఐ ఎల్ రామకృష్ణ ,ఎస్సై ఏ.విబీషణ రావు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ

విశాలాంధ్ర-యలమంచిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు విశాఖపట్నం విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ..

మహిళల ఆరోగ్యానికై ప్రత్యేక వైద్య శిబిరాలు

విశాలాంధ్ర-నాతవరం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అక్టోబర్ 2 వరకు ఆరోగ్యవంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబం కార్యక్రమం నిర్వహించ బడుతుంది. ఈ కార్యక్రమం ద్వారా మహిళల యొక్క ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబాన్ని బలపరుచుకునే ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగింది. నాతవరం మండలం మర్రిపాలెం గ్రామంలో బుధవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట నూతన ఎంపిడివో గా శివ ప్రసాద్

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: మండల పరిషత్ కార్యాలయ నూతన ఎంపిడివోగా శివప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయనఇంతవరకు సబ్బవరం మండల పరిషత్ కార్యాలయం లో ఏఓ గా విధులు నిర్వహించారు.1990 ఆగస్టులో హుకుం పేట మండల పరిసత్ లో జూనియర్ అసిస్టెంట్ గా విధులలో చేరి అనంతరం రాంబిల్లి మండలంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. ఇంతవరకు ఇక్కడ ఎంపిడివో గా చేసిన భానోజీరావు అంబేద్కర్ కోనసీమ జిల్లాకు పదోన్నతి పై బదిలీ అయ్యారు.

రైతులకు అందుబాటులో యూరియా

పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ రాజుబాబు

విశాలాంధ్ర-పాయకరావు పేట: పాయకరావుపేట పిఎసిఎస్ పరిధిలో రైతులకు రెండవ విడత యూరియా అందుబాటులోకి తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజుబాబు తెలిపారు. పిఎసిఎస్ లో బుధవారం రైతులకు యూరియా పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పిఎసిఎస్ లో 279 యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు, మండల కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మజ్జూరి నారాయణరావు, జూరెడ్డి ప్రసాద్, మాకినీడి చిట్టిబాబు, దేవవరపు ఆనంద్ కుమార్, కట్టా శ్రీను, కార్యదర్శి పి.నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన బొలిశెట్టి గోవిందరావు

ఎంపీపీ, మాజీ ఎంపీపీలు, సర్పంచులు చేరిక




విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో వైసీపీ రాజీనామా చేసిన బొలిశెట్టి గోవిందరావు వర్గం రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో టిడిపిలో చేరారు .విజయవాడలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీపీ కే వెంకటలక్ష్మి మాజీ ఎంపీపీలు బొలిశెట్టి శారదా కుమారి కోన లోవ లక్ష్మి ఎంపీటీసీలు బాలం సూరిబాబు, బైపా శ్రీనివాసరావు, సర్పంచులు భూపతి అప్పారావు, పాలపర్తి పాపారావు, సీనియర్ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, సిగిరెడ్డి అప్పారావు ,వెలగ శ్రీను ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురుకుర్తి గంగరాజు, పాయకరావుపేట మండలం పాల్తేరుకు చెందిన వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ ఇంచార్జ్ కొంకుపూడి రామకృష్ణ తదితరులను పార్టీలోకి ఆహ్వానిస్తూ మంత్రి అనిత చేతులు మీదగా పార్టీ కండువాలు వేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి శెట్టి వెంకటేష్, మాజీ ఎంపీపీ వై వినోదరాజు ,మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ,టిడివి సీనియర్ నాయకులు తుమ్మపాల నాగేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, ఎన్ .వెంకటరాజు, గుర్రం రామకృష్ణ అల్లు నరసింహమూర్తి, టి డి పి జిల్లా అధ్యక్షుడు భీమర శెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పరవాద: దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని పరవాడ సినిమా హాల్ కూడలిలో బిజెపి నాయకుడు కూంద్రపు సోమునాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనిత ఆప్టికల్స్ వారిచే నిర్వహించిన శిబిరంలో శంకర్ ఫౌండేషన్ సిబ్బంది రోగులకు వైద్య సేవలు అందించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 120 మంది వైద్య సేవలు వినియోగించుకున్నారు. పరీక్షల అనంతరం ఉచితంగా మందులు అందజేశారు. సందర్భంగా సోమనా యుడు ముందుగా ప్రధాని మోదీకి జన్మకు దిన శుభాకాంక్షలు తెలియజేశారు. యావత్ భారత దేశాన్ని ప్రపంచ శక్తిగా మార్చగల సత్తా ప్రధాని మోదీకే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిత ఆర్టికల్స్ గోపి, బిజెపి నాయకులు బొడ్డు కోటేశ్వరరావు, బ్యాడ్ బాయ్స్ యూత్ సభ్యులు తదులు పాల్గొన్నారు.

మోడీ జన్మదినాన్న సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-కేకోటపాడు: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భం గా బిజెపి కార్యకర్తలు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ 50 పడకల ఆసుపత్రి పరిసరాల్లో బుధవారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులకు పళ్ళు , రొట్టెలు పంపిణీ చేశారు. స్థానిక అయ్యన్న కళాశాలలో నన్నయ యూనివర్సిటీ విశ్రాంత ఉపకులపతి ముర్రు ముత్యాల నాయుడు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ షేక్ ఖాసిం బిజెపి సీనియర్ నాయకులు చల్లా సత్యనారా యణమూర్తి మోడీ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కోసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో బిజెపి నాయకులు జనపరెడ్డి సూర్యనారాయణ, కొట్టన ఈశ్వరరావు, ఇమంది సన్యాసిరావు బండారు శ్రీరామమూర్తి పాల్గొన్నారు.

ఏఎల్ పురం లో 4 నుండి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

ఏర్పాట్లను పరిశీలించిన సిఐ రేవతమ్మ

విశాలాంధ్ర-గొలుగొండ : వచ్చేనెల 4 5 67 తేదీల్లో ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం ఏ ఎల్ పురం హై స్కూల్ లో క్రీడాకారులకు అందించే త్రాగునీరు, ఇతర సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 13 జిల్లాల నుండి పాల్గొని క్రీడాకారులందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు గొలుగొండ ఎస్సై రామారావు విద్య కమిటీ చైర్మన్ లగుడు రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ పిడి జి నర్సింగ్ రావు జి మాధవి ఉపాధ్యాయులు లోచల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్యతర పరిశ్రమల ఏర్పాటు

పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజు

విశాలాంధ్ర-మాకవరపాలెం : మండలం లోరాచపల్లి గ్రామంలో ఉన్న 737 సర్వే నంబర్లు గల ఏపీఐఐసి ప్రభుత్వ భూములను బుధవారం పరిశ్రమల శాఖ ప్రభుత్వ కార్యదర్శి యువరాజ్ జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తో కలిసి పరిశీలించారు. ఏపీఐఐసీ ఆధీనంలో ఉన్న 290 ఎకరాలకు సంబంధించిన భూములు , 737 సర్వే నంబర్ లో ఉన్న 400 ఎకరాల భూమి మ్యాపును పరి శీలించారు. అనంతరం మాకవరపాలెం నుంచి ఎలమంచిలి నియోజకవర్గం వెళ్లే రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలు (ఎమ్ఎస్ఎమ్ఇ)పార్కులు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా ఏపీఐఐసీ భూముల్లో భారీ పారిశ్రామిక కేంద్రాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన భూమిలో ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే కంపెనీలకు సరిపడేంత వాటర్ సోర్స్ కూడా ఈ ప్రాంతంలో ఉందని తెలిపారు. ప్రస్తుతం రైతులకు సంబంధించిన జిరాయితీ భూములు ఏవైతే ఏపీఐఐసీ రికార్డులో నమోదయి ఉన్నాయో వాటిని నెల రోజుల్లో తొలగించి రైతుల పేరున ఆన్లైన్ చేయాలని ఆయన జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ కు ఆదేశించారు. వారి వెంట నర్సీపట్నం ఆర్డీవో వి.విరమణ, ఎపిఐఐసి జోనల్ మేనేజర్ నరసింహం, తహసీల్దారు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి టెన్నికోట్ పోటీలకు గురుకుల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో 10వ తరగతి చదువుతున్న పి. సాగర్ టెన్నికోట్ విభాగంలో జాతీయ స్థాయి పోటీ కి ఎంపికైనట్లు కళాశాల ప్రధానాచార్యులు ఎన్.రామకృష్ణ తెలిపారు. సెప్టెంబర్ 12,13 తేదీలలో కోనసీమ జిల్లా, మండపల్లి లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఈ పాఠశాలకు చెందిన పి.సాగర్ పాల్గొని,ఉత్తమ ప్రతిభ ప్రదర్శించడంతో, అక్టోబర్ 8నుండి 12వరకు ఉత్తరప్రదేశ్ లోని,నోయిడా లో జరుగు జాతీయ స్థాయి పోటీలో పాల్గొనుటకు వెళ్లనున్నట్లు ప్రిన్సిపాల్ తెలియజేశారు. విద్యార్థి ప్రతిభను గుర్తించిన రాష్ట్ర టెన్నీ కోయిట్ అసోసియేషన్ సెక్రటరీ కె. ఎన్. వి.సత్యనారాయణ(పైసా) కి ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థి కి శిక్షణ నిచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు పి డి, పిఇటి లు సి ఎల్ ఎన్ ప్రసాద్, వి.సూర్యనారాయణలను ప్రిన్సిపాల్, స్టాఫ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కె. చిరంజీవి ,ఉపాధ్యాయులు రాంబాబు తదితరులు విద్యార్థిని అభినందించారు.

నూతన ఎంపీడీవో చంద్రశేఖర్ కి ఘన సత్కారం

విశాలాంధ్ర-కోటవురట్ల: మండల అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి. చంద్రశేఖర్ కి తెదేపా నాయకులు అధికారులు ఘనంగా సత్కరించారు. బుధవారం ఎంపీడీవోగా చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టిన అనంతరం డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారి సరోజినీ చంద్రశేఖర్ కి పూల బొకేలు సాలువలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం మండల తెదేపా మాజీ అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు, పిఎసిఎస్ చైర్మన్ జనార్ధన్, తెదేపా ప్రజా ప్రతినిధులు నాయకులు చంద్రశేఖర్ నీ ఘనంగా సత్కరించారు. తహసిల్దార్ తిరుమలబాబు తన సిబ్బందితో కలిసి ఎంపీడీవో చంద్రశేఖర్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా ప్రతినిధులు అధికారులు అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు.

కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బలిజి మహారాజ్

విశాలాంధ్ర-రోలుగుంట: మండలం జానకిరాంపురం కో-ఆపరేటివ్ సొసైటీకి నూతనంగా ఎన్నికైన చైర్మన్ బలిజి మహారాజ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రాంగణంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. నూతన చైర్మన్‌ను సన్మానించేందుకు డైరక్టర్లు, కూటమి నాయకులు, బ్యాంకు సిబ్బంది హాజరయ్యారు. సొసైటీ డైరక్టర్లు పరవాడ రాజారావు, గొర్ల శ్రీరామూర్తి, జనసేన నాయకులు చరకాన సత్తిబాబు, లాలం నర్సింగరావు, ఇటంశెట్టి జాగ్గునాయుడు, ఇటంశెట్టి ఈశ్వరరావు, సోమిరెడ్డి బాబ్జి, మాసాడ శ్రీనివాసరావు, కేసరపూడి శివాజీ, దారపురెడ్డి రామకృష్ణ, వజ్రపు రమేష్, బెజవాడ వాసు, కరణం రామకృష్ణ, బలిజి కళ్యాణం, బలిజి సన్యాసిరావు, కోరుబిల్లి నాగేశ్వరరావు, చంద్రాన నాగేష్ తదితరులు కార్యక్రమానికి హాజరై చైర్మన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, రైతుల అవసరాలు తీర్చడంలో కో-ఆపరేటివ్ సొసైటీ కీలక పాత్ర పోషిస్తోందని, నూతన చైర్మన్ ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రైతులకు తక్షణ రుణాలు, విత్తనాలు, ఎరువులు, పంట ఇన్సూరెన్స్, పంట కోత తర్వాత మార్కెటింగ్ సౌకర్యాలు అందించడంలో సొసైటీ ముందుండాలని వారు సూచించారు. నూతన చైర్మన్ మాట్లాడుతూ, తనను ఈ పదవికి ఎన్నుకున్నందుకు డైరక్టర్లకు, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీని ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమమే తన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. సొసైటీ ద్వారా రైతులకు అన్ని రకాల సహకారం అందించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తానని చెప్పారు. కార్యక్రమం అనంతరం చైర్మన్‌కు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘన సన్మానం చేశారు. నాయకులు, సిబ్బంది కలిసి నూతన చైర్మన్‌ను అభినందించారు.

అమెరికా టారిఫ్‌లతో కష్టాల్లో బ్రాండిక్స్

భారత ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తక్షణ ఉపశమన చర్యలకు హామీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం: అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లతో బ్రాండిక్స్ ఇండియా సంస్థ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొం టోందని, ఈ నేపథ్యంలో భారత ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తక్షణ ఉపశమన చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు బ్రాండిక్స్ భారతీయ భాగస్వామి పిసి దొరస్వామి అన్నారు . బుధవారం బ్రాండిక్స్ దొరస్వామి , వైద్య , ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌తో కలిసి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా బ్రాండిక్స్ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు . 25 శాతం టారిఫ్ కారణంగా ఎగు మతులు కష్టతరంగా మారాయని , తాజాగా మరో 25 శాతం పెంచడంతో 50 శాతం వరకు టారిఫ్‌లు విధించబడటం వల్ల సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందన్నారు . అమెరికా మార్కెట్‌లో పోటీ పడడం దాదాపు అసాధ్యమైందని , దీని ప్రభావం ఉద్యోగులపై పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు . ఈ సందర్భంలో సీఎం చంద్రబాబునాయుడు నుంచి లభించిన సహాయ భరోసాను ప్రస్తావించినట్లు తెలిపారు . ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ అమెరికా 50 శాతం టారిఫ్‌ల విధింపు నేపథ్యంలో అపరెల్ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్రం సీరియస్‌గా పరిగణిస్తోందని , తక్షణ ఉపశమన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారన్నారు . ముఖ్యంగా వేలాది గ్రామీణ మహిళలు , యువతకు ఉపాధి కల్పిస్తూ , సామాజిక పరంగా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న బ్రాండిక్స్ వంటి సంస్థలకు పూర్తి సహకారం అందిస్తామన్నట్లు కేంద్రమంత్రి తెలిపినట్లు దొరస్వామి తెలిపారు .

హరిపురం, రాజకోడూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర-రాంబిల్లి: మండలంలో రాజకోడూరు,హరిపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి సి.సుమంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ అక్టోబరు 15 లోగా ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఉన్న వ్యవసాయ సిబ్బందిని సంప్రదించి ఈ పంట నమోదు చేయించుకోవాలి. మండలంలో 5653 ఎకరాల వరి సాధారణ విస్తీర్ణంలో ఇప్పటికి 4846 ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నారు. ఇప్పటివరకు రైతుసేవకేంద్రాల ద్వారా 268 టన్నులు, ప్రైవేట్ డీలర్ల ద్వారా 30 టన్నులు మొత్తం 298 టన్నుల యూరియా సరఫరా జరిగిందన్నారు. ప్రస్తుతం పి.కె.పల్లి, మురకాడ, కట్టుబోలు, దిమిలి,మామిడివాడ రైతు సేవా కేంద్రాలలో 53 టన్నుల యూరియా రాంబిల్లి,మురకాడ, మామిడివాడ ఆర్ఎస్‌కెలలో 36 టన్నుల డిఎపి,రాంబిల్లి ఆర్ఎస్‌కెలో 8టన్నుల యం.ఓ.పి. అందుబాటులో ఉన్నా యని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ.లు కోటేశ్వరరావు, హేమలత-,రైతులు పాల్గొన్నారు.



రైలు ప్రమాదంలో హేమన్ రాజు మృతిపై హోం మంత్రి వంగలపూడి అనిత దిగ్భ్రాంతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: మండలంలోని వెంకట నగరం గ్రామానికి చెందిన గరికన హేమన్ రాజు జన్మభూమి రైలు కిందపడి తీవ్ర గాయాలపాలై విశాఖపట్నం కెజిహెచ్ లో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈ ఘటనపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హేమన్ రాజు తెలుగుదేశం పార్టీకి వీరాభిమాని కాగా, ప్రమాద వశాత్తు రైలు కింద జారిపడి మృత్యువాత పడ్డారని, ఈ ఘటన తీవ్రంగా కలిచివేసిందని మంత్రి అన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, కుటుంబానికి ప్రభుత్వపరంగా, పార్టీపరంగా అన్ని విధాల సహాయం అందిస్తామని హోం మంత్రి వగలపూడి అనిత హామీ ఇచ్చారు.

ప్రజా సమస్యలపై గళమెత్తిన ప్రజాప్రతినిధులు

విశాలాంధ్ర-కోటవురట్ల: మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఎంపీపీ సింగంపల్లి అప్పలనాయుడు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలపై గళమెత్తారు. తొలుత శాఖల వారీగా చర్చ ప్రారంభించగా కోటవురట్ల ఎంపీటీసీ సూర్యరావు ప్రభుత్వ హాస్పటల్లో పరిశుభ్రత సక్రమంగా లేదని దీనిపైన తగు చర్యలు తీసుకోవాలని సభలో ధ్వజమెత్తారు. వ్యవసాయం, పంచాయతీ రాజ్, వెలుగు, ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణం, రెవిన్యూ , ఆర్ అండ్ బి, పశుసంవర్ధక శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్ వైద్య, ఆరోగ్యశాఖ విద్యాశాఖలపై చర్చించారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దత్తుడు బాబు రాజు ఎంపీడీవో చంద్రశేఖర్, తాసిల్దార్ తిరుమలబాబు, వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

ప్రతీ మహిళా వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలి

మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు

విశాలాంధ్ర-వి.మాడుగుల: ఇంట్లో మహిళ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం బాగుంటుందని మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు అన్నారు. బుధవారం మాడుగుల 30 పడకల ఆసుపత్రిలో స్వస్త్ నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి కె.చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రతీ మహిళ ఆరోగ్యం గుఇరంచి పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అప్పలరాజు మాట్లాడుతూ వివాహం అయిన ప్రతీ మహిళ తన ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ భర్త, పిల్లల గురించి నిత్యం శ్రమిస్తుందన్నారు. ఇలా తన ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయడం వల్ల కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. ప్రతీ మహిళా ఆరోగ్యం పట్ల దృష్టిసారించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు ఝాన్సీరాణి, లెక్కల కాశిబాబు, మండల ఛాయారామ్(రమేష్), తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు పుప్పా లక్ష్మీనారాయణ, కార్యదర్శి వడ్డాది బయంతి, భూపతిదేవవర్మ(బాబు), పలువురు అంగన్వాడీలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్క్ డ్రగ్స్ ఏర్పాటుతో మత్స్యకారులకు తీవ్ర నష్టం

జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు

విశాలాంధ్ర-నక్కపల్లి: రాజయ్య పేట తీరప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్కు ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంతం మత్స్యకారుల తీవ్రంగా నష్టం పోతున్నారని జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం రాజయ్యపేట గ్రామంలో గత నాలుగు రోజులుగా మత్స్యకారులు చేపడుతున్న నిరసన మద్దతు తెలిపారు. ఈ ప్రాంతంలో బల్క్ డ్రగ్స్ పార్కు వద్దంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా మోసా అప్పలరాజు మాట్లాడుతూ రాజయ్యపేట పరిసర ప్రాంతంలో నిర్మాణం చేపడుతున్న బల్క్ డ్రగ్కు వ్యతిరేకంగా మత్స్యకారులు నిరసన చేపడుతున్నారని, బల్క్ డ్రగ్స్ రావడం వల్ల చుట్టు ప్రక్కల మత్స్యకారులకు తీరని నష్టం కలుగుతుందని, ఇప్పటికే అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇప్పటికే హెటిరో పరిశ్రమ వల్ల క్యాన్సర్, టిబి, వంటి రోగులతో బాధపడుతున్నారని, సముద్రంలోకి వదిలే వ్యర్థాల వల్ల మత్స్య సంపద నాశనం అయిందని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న మత్స్యకారులు హెటిరో కంపెనీ వల్ల ఎంత తీవ్రంగా నష్టపోతున్నారని, బల్క్ డ్రగ్స్ పార్కు వల్ల వద్దంటూ నిరసన తెలిపిన వారికి కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. దేశంలో పోరాడే హక్కు ప్రశ్నించే హక్కు ధర్నాలు చేసే హక్కు ఉన్నప్పటికి ఈ ప్రభుత్వం మత్స్యకారులు పర్మిషన్ అడిగినప్పటికి షర్మిషన్ ఇవ్వకపోవడం పట్ల జాతీయ మత్స్యకార సంఘం ఖండిస్తుందన్నారు. ఈ విషయమై జాతీయ మత్స్యకార సంఘం చైర్మన్ నందకుమార్జి, వర్కింగ్ చైర్మన్ ప్రభాకర్, సెక్రటరీ జనరల్ అనంత నగేష్ బాబు తెలియపర్చి మత్స్యకారులకు న్యాయం జరిగే వరకు రాజయ్యపేట పరిసర గ్రామాల మత్స్యకారుల వెంట జాతీయ మత్స్యకార సంఘం ఏపి రాష్ట్ర కమిటి ఉంటుందని అయన తెలిపారు. మత్స్యకారులందరినీ ఈ ఉద్యమంలో పాల్గొనేవిధంగా జాతీయ మత్స్యకార సంఘం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జిల్లా అధ్యక్షులు మైలపల్లి జగ్గారావు, నక్కపల్లి మండల అధ్యక్షులు ఎరిపిల్లి అప్పలరాజు, పాయకరావుపేట మండల అధ్యక్షులు నూరాడ శ్రీను, తదితరులు ఉన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో కూటమి నేతలు బిజీ

గందరగోళంలో ప్రజలు

మార్పులు చేర్పులు కల్పించాలని కోరుతున్న ప్రజా సంఘాలు

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట: రేషన్ బియ్యం దుర్వినియోగం కాకుండా చూడటం, రేషన్ తీసుకునే సమయంలో ఇబ్బందులు తగ్గించడమే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యులు కె ఎస్ ఎన్.ఎస్ రాజు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో భాగంగా మంగళవారం మండలంలోని కూటమి నేతలు బిజీబిజీగా గడుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఏటీఎం కార్డు సైజులో ఉండే ఈ కార్డుపై క్యూఆర్ కోడ్ ఉంటుందని దాన్ని స్కాన్ చేయగానే రేషన్ తీసుకున్న వివరాలు పొందుపరిచి ఉంటాయని కూటమి నేతలు ప్రజలకు వివరిస్తున్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల్లో మార్పులు,చేర్పులకు అవకాశం కల్పించండి

కొత్త స్మార్ట్ రేషన్ కార్డు లు అందుకున్న లబ్ధిదారుల్లో కొందరు పాత సమస్యలతోనే ఇబ్బంది పడే అవకాశం కనిపిస్తుంది. కొన్ని కార్డుల్లో కుటుంబ సభ్యుల బంధుత్వం స్థానంలో "ఇతరులు" అని ముద్రించగా, మరికొన్ని కార్డుల్లో చిరునామా స్థానంలో అర్థంలేని అక్షరాలు కనబడుతున్నాయని. ఇంటి యజమాని ఫోటో సరిగ్గా లేకపోవడం, కుటుంబసభ్యుల వివరాలు తప్పుగా ఉండటం, అడ్రస్ తప్పుగా ఉండడం వంటి సమస్యలు ఉన్నట్టు ప్రజలు చెబుతున్నారని, కొన్నిచోట్ల మహిళల పేరుతో రావాల్సిన కార్డులు పురుషుల పేరుతో వచ్చాయని అలాగే ఊరు, మండలం, జిల్లా పేర్లలోనూ తప్పులు చోటు చేసుకున్న సందర్భాలు ఉన్నాయని దీనిపై ప్రజలలో సంక్షేమ పథకాలకు దూరమవుతామేమోనని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేష కార్డు లో మార్పులు చేర్పుల చేసుకునే అవకాశం కల్పించాలని పలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

దుర్గా మల్లేశ్వర స్వామి అమ్మవారి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-నర్సీపట్నం :నర్సీపట్నం శ్రీ దుర్గమల్లేశ్వరి అమ్మవారి దేవస్థానం కమిటీని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు బుధవారం టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, దేవాదాయ శాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు సమక్షంలో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్ దుర్గమల్లేశ్వరి అమ్మవారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా జంప నాగేంద్రరాజు గారితో పాటు పదిమంది కమిటీ సభ్యులకు కండువాలు కప్పి పరిచయం చేశారు. అనంతరం ఈవో సాంబశివరావు కమిటీ సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం శ్రీ శ్రీ శ్రీ దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయం ఎంతో మహిమగలదని అన్నారు. నర్సీపట్నం ప్రాంతంలో ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ప్రతి ఆలయము స్పీకర్ అయ్యన్నపాత్రుడు, పద్మావతి చేతుల మీదుగా అభివృద్ధి చెందినట్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా అమ్మవారి ఆలయ ప్రతిష్టను కాపాడుతూ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కానీ గత ప్రభుత్వ కాలంలో నాసిరకం పదార్థాలతో అన్నదానం నిర్వహించడం, గుట్టుగా గుడి హుండీ లెక్కించడం, అమ్మవారి చీరలపై జరిగిన అక్రమాల గురించి ఒక అజ్ఞాత వ్యక్తి లేఖ ద్వారా తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అలాంటి తప్పులు మళ్లీ జరగకుండా అన్ని వర్గాల వారిని కలుపుకొని, భక్తి శ్రద్ధలతో సేవ చేసుకునే వారినే కమిటీ సభ్యులుగా నియమించినట్లు తెలిపారు. నర్సీపట్నంలోని అయ్యప్ప స్వామివారి ఆలయం, బాలవినాయక ఆలయం, నూకాంబిక ఆలయం, మరిడిమాంబ అమ్మవారి ఆలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చామని తెలిపారు. ఇప్పుడు దుర్గమల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో హుండీ లెక్కింపు బహిరంగంగా జరుగుతోందని చెప్పారు. ప్రతి సంవత్సరం ఆలయ ఆదాయం%-%ఖర్చుల వివరాలను కమిటీ సభ్యులు భక్తులకు తెలియజేయాలని సూచించారు. రాబోయే అమ్మవారి నవరాత్రుల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కమిటీకి ఆదేశించారు. ఆలయ చైర్మన్ నాగేంద్రరాజు గారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో కమిటీ ద్వారా తనను చైర్మన్‌గా నియమించి బాధ్యతలు అప్పగించిన గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, కౌన్సిలర్ పద్మావతి , చింతకాయల విజయ్, చింతకాయల రాజేష్ లకి కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం ఉత్సవ కమిటీగా అమ్మవారి దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు, అదే విధంగా ఈ సంవత్సరం కూడా 22వ తేదీ నుండి అమ్మవారి నవరాత్రులను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, నవరాత్రుల్లో ప్రతిరోజూ అన్నప్రసాదం కార్యక్రమం నిర్వహించనున్నామని తెలిపారు. అదేవిధంగా దాతల సహకారంతో ప్రతి శుక్రవారం కూడా అన్నప్రసాదం నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ కన్నయ్య నాయుడు, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ రుత్తల కృష్ణ, రావణపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు, నూకాంబిక ఆలయ చైర్మన్ కొరుప్రోలు శ్రీనివాసరావు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా గో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలి

భారతీయ ధర్మ పరిషద్ జాతీయ అధ్యక్షులు కృష్ణ చరణా నంద భారతి స్వామి

విశాలాంధ్ర-పాయకరావుపేట : దేశ, రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా గో సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని భారతీయ ధర్మ పరిషద్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ కృష్ణ చరణానంద భారతి స్వామి కోరారు. భారతీయ ధర్మ పరిషద్ జిల్లా అధ్యక్షులు రామాల శివ నాగేశ్వరరావు పర్యవేక్షణలో భారతీయ జనతా పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొల్లవరపు రత్న భరత్ ఆధ్వర్యంలో స్థానిక పాండురంగ స్వామి దేవాలయం నుండి జాతీయ రహదారి పై జంక్షన్ వరకు భారతీయ ధర్మ పరిషద్ చైతన్య పాదయాత్ర నిర్వహించారు. అనంతరం సనాతన ధర్మ మహాసభ నిర్వహించారు. మహాసభలో భారతి స్వామి మాట్లాడుతూ గోవధ నిషేధ చట్టాన్ని సంపూర్ణంగా అమలు చేస్తూ, గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, దేశవ్యాప్తంగా సంస్కృత విశ్వ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు పాఠ్యాంశంగా భగవద్గీతను చేర్చాలని, హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తూ, ఆక్రమణకు గురైన మాన్యాలను, భూములను తిరిగి అందజేయాలని, అరణ్య గిరి ప్రాంతాలలో ఉన్న గిరిజనులకు మౌలిక సౌకర్యాలతో పాటు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతలపు ప్రదీప్, యాళ్ల వరహాల బాబు, తోట నగేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, మజ్జూరి నారాయణరావు, ధర్మ ప్రతినిధులు సత్యానందగిరి స్వామీజీ, దివ్యానంద సరస్వతి స్వామీజీ, విద్యానందగిరి స్వామీజీ, కృష్ణా నందగిరి స్వామీజీ, ఓం గిరి స్వామీజీ, ప్రసాదాచార్యులు, నారాయణ చార్యులు, కృష్ణ స్వామి, డాక్టర్ సమీరా, కృష్ణ వర్మ, శ్రీహరి రాజు, ఆచంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట ఎంపీడీవో గా విజయలక్ష్మి

విశాలాంధ్ర-పాయకరావుపేట : పాయకరావుపేట ఎంపీడీవో గా పి. విజయలక్ష్మి నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆమె బాధ్యతలు స్వీకరించారు. బుచ్చయ్య పేటలో ఈవోపీఆర్డిగా పనిచేసిన విజయలక్ష్మి ఎంపీడీవో పదోన్నతి కల్పిస్తూ ఇక్కడకు బదిలీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఎంపీడీవో ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది ఎంపీడీవో కు శుభాకాంక్షలు తెలిపారు.

ఖాజీపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండలంలో ఖాజీపాలెం గ్రామంలో మండల టీడీపీ అధ్యక్షులు పీలా తులసీరామ్ చేతులమీదుగా లబ్దిదారులకు బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అర్హులందరికీ రేషన్ సరుకులు అందేలా చేయాలనే ఆలోచనతో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమం చేపట్టారన్నారు . ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పీలా సందీప్ , ఎక్స్ ఎంపీటీసీ రమణ, నాగశ్రీను , సత్యారావు , వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వైసిపి నాయకుడు ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని వంగలి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు కోట్ని నాయుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని బుధవారం పెందుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ హాస్పిటల్ కి వెళ్లి కోట్ని నాయుడు ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఆయనతో పాటు గవర రాజు,విద్యార్థి విభాగం అధ్యక్షుడు బొడ్డపల్లి హేమంత్ కుమార్, ఉగ్గిన నాగార్జున తదితరులు ఉన్నారు.

రోలుగుంట ఎంఈఓ పలు పాఠశాలల తనిఖీ

విశాలాంధ్ర-రోలుగుంట: రోలుగుంట మండల విద్యా శాఖాధికారి-2 వి.జగ్గారావు బుధవారం మండలంలోని పలు పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. రొంగలపాలెం, జేపి. అగ్రహారం, కుసర్లపూడి ప్రాథమిక పాఠశాలల్లో ఆయన రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల అభ్యాసన స్థాయిని స్వయంగా పరీక్షించి, బోధన పద్ధతులపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అలాగే మధ్యాహ్న భోజన వంటశాలను పరిశీలించి, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల హాజరు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఏ ఎల్ పురం లో అక్టోబర్ 4 నుండి రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు

ఏర్పాట్లను పరిశీలించిన సిఐ రేవతమ్మ

విశాలాంధ్ర-గొలుగొండ : వచ్చేనెల 4 5 67 తేదీల్లో ఏ ఎల్ పురం జిల్లా పరిషత్ హై స్కూల్లో రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు మూడు రోజులు పాటు నిర్వహించడం జరుగుతుందని నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం ఏ ఎల్ పురం హై స్కూల్ లో క్రీడాకారులకు అందించే త్రాగునీరు, ఇతర సదుపాయాలపై సమీక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 13 జిల్లాల నుండి పాల్గొని క్రీడాకారులందరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు గొలుగొండ ఎస్సై రామారావు విద్య కమిటీ చైర్మన్ లగుడు రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్ పిడి జి నర్సింగ్ రావు జి మాధవి ఉపాధ్యాయులు లోచల రమేష్ పాల్గొన్నారు.

ఎంపీడీవో గా పి .మీనా కుమారి బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-యస్ .రాయవరం : ఎస్ .రాయవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా పి .మీనా కుమారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పద్మనాభం మండలంలో డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న ఈమెకు పదోన్నతి రావడంతో ఎస్. రాయవరం ఎంపీడీవో గా నియమించారు. ఇదే స్థానంలో పనిచేస్తున్న ఇంచార్జ్ ఎంపీడీవో సత్యనారాయణకు ముంచింగి పుట్టు మండలానికి బదిలీ అయింది .దీంతో ఈమె ఇంచార్జ్ ఎంపీడీవో సత్యనారాయణ నుంచి బాధ్యతలు స్వీకరించి సిబ్బందిని పరిచయం చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో బంగారు సత్యనారాయణ ,మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రాజాంలో ఘనంగా విశ్వకర్మ జయంతి, మహా అన్నదానం, తిరువీధి ఊరేగింపు



విశాలాంధ్ర-రాజాం : రాజాం కస్పా వీధిలో బుధవారం విశ్వకర్మ జయంతి వేడుకలు విశ్వబ్రాహ్మణులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచే విశ్వకర్మ స్వామికి ప్రత్యేక పూజలు, హోమాది కార్యక్రమాలు జరిపి భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సుమారు 2000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. సాయంత్రం స్వామివారిని తిరువూరు ఊరేగింపు చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించటం విశ్వకర్మ సమాజానికి గౌరవకరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వారు తెలిపారు.అధ్యక్షుడు మగడ శ్రీను,ఉపాధ్యక్షుడు ముంతా రమేష్, కార్యదర్శి తాళబత్తుల సంతోష్, కోశాధికారి మండా శ్రీధర్,సహ ఉపాధ్యక్షుడు సింహాద్రి ఆనంద్, ముగడ జగదీష్, తల్లాడ సంగమేశ్వరరావు,చిప్పాడ శ్రీను పాల్గొన్నారు.

మై హోమ్ ఇండస్ట్రీస్ లో ఘనంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి 75వ జన్మదినోత్సవం

విశాలాంధ్ర-యలమంచిలి: మండలం లోని ములకలాపల్లి గ్రామంలో గల మైహోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ (సిమెంట్ ఫ్యాక్టరీ) వారు, భారత ప్రధానమంత్రి నరేంద్రమోడి 75వ జన్మదినము సందర్భముగా, ప్లాంట్ లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ములకలాపల్లి, మన్యపాలెం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, పుస్తక వితరణ, ట్రక్ డ్రైవర్ల కు ఎయిడ్స్ పై అవగానక కార్యక్రమాన్ని, గుట్కానములుట, డ్రంక్ అండ్ డ్రైవ్ పై అవగాహన కార్యక్రమం మొదలగు కార్యక్రమములు నిర్వహించడం జరిగినదని ఫ్యాక్టరీ యూనిట్ హెడ్ బి.రామస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ యూనిట్ హెడ్. బి.రామస్వామి, సీనియర్ డి.జి.ఎమ్ (పి.అండ్.ఎ) ఎల్. శ్రీనివాసరావు, ఓ.హెచ్.సి ఇన్ చార్జ్ బి.రాజు, ఫ్యాక్టరీ కన్సల్టెంట్ డాక్టర్ డి. సాంభమూర్తి, ఇతర ఉద్యోగులు, కార్మికులు, పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని మహిళలు వినియోగించుకోవాలి : డాక్టర్ శ్రీలక్ష్మి.

విశాలాంధ్ర-కె. కోట పాడు :స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేకంగా మహిళలకు ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీ లక్ష్మి అన్నారు. బుధవారం సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ శక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు .ఈ శిబిరానికి హాజరైన మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఇవ్వడం జరుగుతుందని , ఈ కార్యక్రమాలు అక్టోబర్ రెండు వరకు ఉంటాయన్నారు. మొదటిరోజు వైద్య శిబిరానికి హాజరైన మహిళలకు వివిధ విభాగాల వైద్య నిపుణులచే స్త్రీలలో వచ్చే క్యాన్సర్లు, వ్యాధులు, పౌష్టికాహార లోపంతో వచ్చే సమస్యలపై తగు సూచనలు చేసి అవగాహన కల్పించారు . అనంతరం డాక్టర్ శ్రీలక్ష్మి ఈ వైద్య శిబిరం యొక్క అవశ్యకతను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు దోకల నరసింహమూర్తి , సర్పంచ్ వై. భవాని , చల్ల సత్య నారాయణ మూర్తి , రొంగలి మహేష్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు వి. కోటేశ్వరరావు, రెడ్డి రమ, జి. వైదేహి, పి. విజయలక్ష్మి, ఎమ్. మహేష్. బి.రోజరాణి, వై.కుసుమ రాణి పి .ప్రశాంత్, వై.సురేంద్ర బాబు, పి.సుమన్ లత, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎల్ పురం లో ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-గొలుగొండ : స్థానిక మేజర్ పంచాయతీ ఎ ఎల్ పురం లో శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పని వాళ్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది ముందుగా ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేసి భక్తి శ్రద్ధలతో ఉదయం నుంచి పూజలను నిర్వహిస్తూ సంఘం సభ్యులు భజనలతో హర్షధ్వానాలతో కార్యక్రమం చేపట్టారు విశ్వకర్మ కౌసల్య యోజన పథకం కింద ప్రతి విశ్వబ్రాహ్మణులకు పనిముట్లు అందజేసిన నరేంద్ర మోడీకి కుటమి ప్రభుత్వానికి విశ్వబ్రాహ్మణులు ధన్యవాదాలు తెలిపారు. సంఘం అందించిన బహుమతులను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో బర్నికల వరప్రసాద్, తామర పల్లి శివ, గొల్తి తాతాజీ, శ్రీశైలపు శివప్రసాద్, బర్నేకల మణికంఠ, కట్టుమల్ల శ్రీనివాసు, వింజరపు వీర ప్రభ, గొల్తి వాసు, వంగ నాగేశ్వరరావు మరియు సంఘం సభ్యులు ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోలుగుంటలో ఘనంగా మోడీ 75వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -రోలుగుంట: రోలుగుంట మండలం కుసర్లపూడి గ్రామంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ దేవత శ్రీ శ్రీ దేవి పెద్దమ్మ ఆలయంలో మోడీ పేరున ప్రత్యేక అర్చన నిర్వహించగా, అనంతరం ఆలయ ఆవరణలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఆ తరువాత కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు స్వీట్లు పంచారు. ఈ వేడుకల్లో బీజేపీ మండల అధ్యక్షుడు పచ్చిగోళ్ళ ఈశ్వరరావు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు.

అమృతపురంలో ఘనంగా మోడీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సబ్బవరం: భారతీదేశ ప్రధాని నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవాపక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా సబ్బవరం మండలం అమృతపురం పంచాయతీ చింతగట్ల అగ్రహారంలో బీజేపీ సీనియర్ నాయకులు గొట్టివాడ సామ్రాట్ కుమార్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలపార్టీఅధ్యక్షులు గొంప నరసింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి నాయకులుకి తినిపించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి పాఠశాల ఆవరణ అంతా పరిశుభ్ర పరిచారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ప్రపంచంలోనే శక్తివంతమైన ప్రధాని, భారతదేశాన్ని అన్ని రంగాల్లో అగ్రగామి గా నిలిపేందుకు కృషి చేస్తున్న నరేంద్ర మోడీ జన్మదిన పర్వదినాన్ని మండలంలో పలు చోట్ల ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నాగల వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెందుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు,వార్డు మెంబర్ బుద్రి శ్రీనివాస్,వనం సత్యనారాయణ,గండి సత్యం నాయుడు,గల్లా శ్రీనివాసరావు, ఆకాష్ కుమార్, చక్రవర్తి,బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంటలో స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ ప్రారంభం

విశాలాంధ్ర-రోలుగుంట: మహిళల ఆరోగ్యం, శక్తివంతమైన కుటుంబ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం రోలుగుంట పిహెచ్సిలో బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు కొనసాగనున్న ఈ ప్రత్యేక వైద్యోత్సవాన్ని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శ్రావణి, డాక్టర్ మజీద బేగం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం సుస్థిర అభివృద్ధికి మహిళల ఆరోగ్యం అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని పేర్కొన్నారు. సుగర్, బీపీ, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను ముందస్తు గుర్తింపు ద్వారా నియంత్రించేందుకు ఈ కార్యక్రమం కీలకంగా నిలుస్తుందన్నారు. గ్రామీణ మహిళలకు అవగాహన కల్పించడమే కాకుండా, అవసరమైన వైద్య పరీక్షలు ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యవంతంగా, సమాజం శక్తివంతంగా మారుతుందని వైద్యాధికారి శ్రావణి స్పష్టం చేశారు. స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

రవాణా శాఖ కార్యాలయానికి స్థల పరిశీలన చేసిన అధికారులు

విశాలాంధ్ర -నర్సీపట్నం: మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం గ్రామంలో టిడ్కో గృహాల దగ్గర లో ఆర్ టీ ఓ ప్రాంతీయ రవాణా అధికారి వారి కార్యాలయం నిర్మాణం నిమిత్తం కేటాయించిన సుమారు మూడు ఎకరాల స్థలమును ఆర్ టీ ఓ , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్, తహశీల్దార్, వీఆర్ ఓ లు కలిసి పరిశీలించారు. కార్యాలయానికి స్థలం అనుకూలంగా లేదా అనే విషయాలను పరిశీలించారు. నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపి తదుపరి నిర్ణయం తీసుకుంటామని తాసిల్దార్ రామారావు తెలిపారు. రవాణా శాఖకు ఇప్పటివరకు శాశ్వత కార్యాలయం లేక అద్దె భవనంలో నడుస్తున్న సంగతి విదితమే.

నేడు పాత కృష్ణ దేవి పేట లో మరిడి మాంబ జాతర

సర్పంచ్ పందిరి సత్యనారాయణ

విశాలాంధ్ర-గొలుగొండ : గొలుగొండ మండలం పాత కృష్ణ దేవి పేట గ్రామంలో గ్రామ దేవత మరిడిమాంబ జాతర మహోత్సవం గురువారం నిర్వహించినట్లు సర్పంచ్ పందిరి సత్యనారాయణ తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా జాతర మహోత్సవం నిర్వహించేందుకు గ్రామస్తులు ఉత్సవ కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు గురువారం ఉదయం నుండే భక్తులు అమ్మవారికి కానుకలు సమర్పించి పసుపు కుంకుమలు అందించి మొక్కులు చెల్లించుకుంటారు. ఇప్పటికే గ్రామ పురవీధుల్లో విద్యుత్తు అలంకరణ చేపట్టారు. జాతర మహోత్సవంలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తూ ఉంటారు

స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమం ప్రారంభం

ఎంపీపీ బోకం సూర్యకుమారి

విశాలాంధ్ర -నబ్బవరం: మండలంలోని గుల్లేపల్లి పిహెచ్ సి నందు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించిన స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని ఎంపీపీ బొకం సూర్య కుమారి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరచి, కుటుంబాలను బలోపేతం చేసే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 'స్వస్థ్ నారీ - సశక్త పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఎస్. ఎన్. ఆర్. చక్రవర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి. ధమయంతి మహిళల కు, కిషోర్ బాలికలకు, గర్భిణీలకు, బాలింతలకు, వృద్ధులకు వచ్చే వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స చేసి మందులు పంపిణీ చేశారు. అలాగే క్యాన్సర్ పరీక్షలు వివిధ రక్త పరీక్షలు టీ. బి. పరీక్షలు నిర్వహించారు. ఆయుష్ వైద్య సేవలు అందించడం జరిగింది. అలాగే అంగన్వాడీలు పౌష్టికాహారం ఆవశ్యకతను తెలియజేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం మరియు అసంఖ్యమినిత వ్యాధులు గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బందారు మంగ శ్రీనివాస్, బిజెపి నాయకులు, గొంప నరసింహారావు, వనం సత్యనారాయణ, డాక్టర్ ఎస్ ఎన్ ఆర్ చక్రవర్తి,డాక్టర్ కుసుమకుమారి, ఎంపీహెచ్వో ఆర్ఎం నాయుడు, నర్సింగరావు, వైద్య సిబ్బంది,అంగన్వాడి సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓమ్మివానిపాలెంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని అంతకాపల్లి పంచాయతీ శివార ఓమ్మివానిపాలెం గ్రామంలో బుధవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. జనసేన నాయకులు పల్లా రమణ ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీలో గత ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా, కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ రేషన్ కార్డును కూటమి ప్రభుత్వం పంపిణీ చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కే. మోహన, గ్రామ పెద్దలు ఒమ్మి కోటిబాబు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమం ప్రారంభం



విశాలాంధ్ర-పాయకరావుపేట : పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ప్రారంభించారు. 17 వ తేదీ నుంచి వచ్చేనెల 2వ తేదీ వరకు శిబిరాలు నిర్వహిస్తారు. మహిళలకు షుగరు, బిపి, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఎనీమియా తదితర ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి మెరుగైన వైద్యం అందించాలన్నదే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రారంభ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చింతలపు ప్రదీప్, పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్, పెదిరెడ్డి చిట్టిబాబు, పిఏసిఎస్ చైర్మన్ దేవవరపు రాజుబాబు, మండల ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మజ్జూరి నారాయణరావు, పల్లా విలియం కేరి, చింతకాయల రాంబాబు, కసింకోట సత్తిబాబు, నారపురెడ్డి పద్మావతి, దేవవరపు ఆనందకుమార్, వేములపూడి అప్పారావు, రవిరాజు, శ్రీరంగం రమేష్, డాక్టర్ వివిఎస్ సౌందర్య, ఎంపిహెచ్ఓ డి. నెహ్రూ, సూపర్వైజర్ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి

విశాలాంధ్ర-పాయకరావుపేట: శ్రీ కామాక్షి విశ్వబ్రాహ్మణ సంఘం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పెంటర్ వడ్రంగి అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి నరసింహమూర్తి ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలు, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట నగేష్, చింతలపు ప్రదీప్, యాళ్ల వరహాల బాబు, పెదిరెడ్డి చిట్టిబాబు, మజ్జూరి నారాయణరావు, గూటూరు శ్రీనివాసరావు, వేములపూడి అప్పారావు, మొల్లేటి నారాయణమూర్తి, మొల్లేటి వీరభద్రాచారి, కొత్తల శ్రీను, వరద ఈశ్వరరావు, వేమవరపు చిట్టిబాబు, కొప్పోజు శ్రీను, రామోజు నాగేశ్వరరావు, అలుగోలు రమణ, గానుగుల సత్తిబాబు, దివిలి భూషణం, దివిలి వరహాల బాబు, టెక్కలి రామకృష్ణ, కొత్తపల్లి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.